# వేతన ఒప్పందపు అంగీకార పత్రం

## *1. ఉపోద్ఘాతం మరియు పూర్వరంగం*

1.1 బిఎస్ఎన్ఎల్ ఏర్పడిన తర్వాత 1.10.2000 నుండి ఉత్తర్వు నెం. బిఎస్ఎన్ఎల్/26/ఎస్ఆర్/2002, తేది 7.8.2002 ద్వారా 31.12.2006 తేదీ దాకా అమలయ్యేలా ఐడిఏ పే స్కేళ్ళు వర్తింపజేయబడ్డాయి. ఈ కాలపరిమితి పూర్తయిన దృష్ట్యా 1.1.2007 నుండి తదుపరి వేతన సవరణ జరుగవలసి వుంది. డిపిఇ ఉత్తర్వు నెం. 2(7)2006-డిపిఇ (డబ్ల్యుసి)-జిఎల్-XIV, తేది 9.11.2006 ద్వారా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలోని మేనేజ్‌మెంట్లు, యూనియన్లతో చర్చలు జరపడం కోసం మార్గదర్శకాలను జారీ చేసింది.

1.2 తరువాత డిపిఇ ఉత్తర్వు నెం. 2(7)/06-డిపిఇ (డబ్ల్యుసి) జిఎల్-VI, 1.5.2008 ద్వారా వేతన ఒప్పందపు కాలపరిమితి 5 సం॥ల నుండి 10 సం॥ల వరకు ఉండవచ్చని ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేసింది. 9.11.2006 నాటి ఉత్తర్వులోని మిగిలిన మార్గదర్శకాలు యధాతథంగా వుంటాయి.

1.3 1.1.2007 నుండి అమలు కావాల్సిన వేతనాలు, అలవెన్సులు మరియు ఇతర బెనిఫిట్ల కోసం, గుర్తింపు పొందిన యూనియన్‌గా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తమ డిమాండ్లను 3.9.2008న బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటుకి తెలియజేశారు.

1.4 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలోని అధికారుల వేతన సవరణకు చెందిన ఉత్తర్వులను డిపిఇ ఓ.ఎం. నెం. 2(70)/08-డిపిఇ (డబ్ల్యుసి), తేది 26.11.2008 ద్వారా జారీ చేసింది. రాష్ట్రపతి ఆమోదముద్ర పొందిన తర్వాత డిఓటి ఉత్తర్వు నెంబరు 61-01/2009-ఎస్‌యు, తేది 27.2.2009న అధికారుల వేతనాలు 1.1.2007 నుండి సవరిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రపతి ఆమోదముద్ర పడిన తర్వాత తేదీ అయిన 27.2.2009 నుండి అధికారులకు హెచ్ఆర్ఏ మరియు ఇతర అలవెన్సుల సవరణ అమలయింది.

1.5 గుర్తింపు పొందిన యూనియన్ మరియు మేనేజిమెంటు సభ్యులతో 19.12.2006 నాటి బిఎస్ఎన్ఎల్ ఉత్తర్వుల ద్వారా వేతన సవరణ కోసం ఒక వేతన సవరణ కమిటీని ఏర్పాటుచేసారు. అయితే ఛైర్‌పర్సన్‌ను, కొంతమంది సభ్యులను మారుస్తూ 5.3.2009 ఈ వేతన సవరణ కమిటీ తిరిగి ఏర్పాటుచేసారు. ఈ కమిటీ అనేక దఫాలు వరుసగా చర్చలు జరిపి వేతన సవరణను పూర్తిచేసి, ఈ క్రింది రికమండేషన్లను ఆమోదించింది.

## *2. ఒప్పందంలోని ప్రధానాంశాలు*

2.1 1.1.2007 నాటికి బిఎస్ఎన్ఎల్ సర్వీసులో వున్న నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఈ ఒప్పందం వర్తిస్తుంది. ఎసిపి లభించడం వల్ల అధికారుల వేతన స్కేళ్ళు పొందుతున్న నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు కూడా ఈ వేతన ఒప్పందం వర్తిస్తుంది. కంపెనీలో తరువాత చేరిన నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా పేర్కొనబడిన విధంగా ఒప్పందం వర్తిస్తుంది. పోస్ట్ బేస్డ్ ప్రమోషన్ వల్లగానీ, అఫిసియేటింగ్ బేసిస్‌లోగానీ, అడ్‌హాక్‌గా కానీ అధికారుల వేతన స్కేళ్ళలో వుండి, అధికారుల అలవెన్సులు పొందుతున్న నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా ఈ వేతన ఒప్పందం వర్తిస్తుంది.

2.2 ఈ ఒప్పందం ద్వారా సవరించబడిన వేతనాలు 1.1.2007 నుండి అమలులోకి వస్తాయి. వేతన సవరణ కాలపరిమితి ఐదు సంవత్సరాలుగా వుండాలని యూనియన్ డిమాండ్ చేసింది. మేనేజ్‌మెంట్ వేతన సవరణ కాలపరిమితి 10 సంవత్సరాలు వుండాలని ప్రతిపాదించింది. అనేక దఫాలుగా జరిగిన చర్చల అనంతరం చివరకు అధికారులకు వేతన సవరణ ఎప్పుడు జరుగుతుందో అప్పటి నుండి వేతన సవరణ నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా జరగాలని అంగీకరానికి రావడం జరిగింది.

## *3. వేతన స్కేళ్ళు*

| వ.సం. | గ్రేడ్ | ప్రస్తుత పే స్కేలు | రికమెండ్ చేయబడిన పే స్కేలు |
|---|---|---|---|
| 1. | ఎన్ఇ-1 | 4000-120-5800 | 7760 - 13320 |
| 2 | ఎన్ఇ-2 | 4060-125-5935 | 7840 - 14700 |
| 3 | ఎన్ఇ-3 | 4100-125-5975 | 7900 - 14880 |
| 4 | ఎన్ఇ-4 | 4250-130-6200 | 8150 - 15340 |

| | | | |
|---|---|---|---|
| 5 | ఎన్ఇ-5 | 4550-140-6650 | 8700 - 16840 |
| 6 | ఎన్ఇ-6 | 4720-150-6970 | 9020 - 17430 |
| 7 | ఎన్ఇ-7 | 5700-160-8100 | 10900 - 20400 |
| 8 | ఎన్ఇ-8 | 6550-185-9325 | 12520 - 23440 |
| 9 | ఎన్ఇ-9 | 7100-200-10100 | 13600 - 25420 |
| 10 | ఎన్ఇ-10 | 7800-225-11175 | 14900 - 27850 |
| 11 | ఎన్ఇ-11 | 8570-245-12245 | 16370 - 30630 |

3.2 వేతన సవరణ స్కేళ్ళలో ప్రమోషన్ పాలసీ అమలులో భాగంగా డిఓటి అనుమతి కోసం పంపబడిన 9200-250-13200 మరియు 9850-250-14600 వేతన స్కేళ్ళకు సవరించబడిన వేతన స్కేళ్ళు డిఓటి అనుమతి లభించిన తర్వాత పేర్కొన బడతాయి.

3.3 **పారిశ్రామిక డియర్‌నెస్ అలవెన్సు (ఐడిఏ):** 1.1.2007 నాటికి ఐడిఏ పే స్కేలులో వేతనం పొందుతున్న నాన్ ఎగ్జిక్యూటివ్స్ అందరికీ అధికారులకు అమలుచేసిన విధంగానే 100% డి.ఎ. (1.1.2007 నాటి) బేసిక్‌లో కలుపుతారు. కనుక అఖిల భారత ధరల సూచి (ఎఐసిపిఐ) 2001 = 100 ప్రకారం 1.1.2007 నాటికి 126.33 వున్నది, 1.1.2007 నాటికి 'సున్న' అవుతుంది. ప్రస్తుతం వున్న విధానం ప్రకారమే ప్రతి మూడునెలల కొకసారి డి.ఎ. ప్రకటిస్తారు. 1.4.2007 నుండి కొత్త ఐడిఏలను డిపిఇ ప్రకటించిన మేరకు కాలపరిమితి ప్రకారం అమలుచేస్తారు.

3.4 **ఫిట్‌మెంట్ విధానం**

3.4.1 1.1.2007 నాటికి నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఏ బేసిక్ పేలో అయితే వున్నారో దానికి అనుగుణంగా క్రింద 3.4.3 పేరాలో పేర్కొనబడిన విధంగా వారి బేసిక్ పేను సవరించిన వేతన స్కేళ్ళలో వుంచుతారు.

3.4.2 1.1.2007 తర్వాత బిఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగం పొందిన వారు, వారు ఏ వేతన స్కేలులో అయితే ఉద్యోగం పొందారో ఆ వేతన స్కేలు ప్రారంభ స్టేజిలో వుంటారు. ఒకవేళ వారు ఉద్యోగంలో చేరిన తేదీనాటికి వారి జీతం (బేసిక్+డిపి+డిఎ), సవరించబడిన వేతన స్కేలు కంటే ఎక్కువగా వున్న పక్షంలో, ఆ తేడాగా వున్న మొత్తాన్ని 'పర్సనల్ పే'గా చూపించి, భవిష్యత్తులో రాబోయే ఇంక్రిమెంట్లలో సవరిస్తారు.

3.4.3 ఈ క్రింది సూత్రం ద్వారా వేతన సవరణ జరుపుతారు.

ఎ) 1.1.2007 నాటి పాత బేసిక్ పే +

బి) 1.1.2007 నాటి పాత బేసిక్ పే పై 68.8% డి.ఎ. (బేసిక్ × 68.8%) +

సి) పై (ఎ+బి) మొత్తం పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్

డి) ఈ వచ్చిన మొత్తాన్ని తరువాతి పది రూపాయలకు సవరించి, ఆ వచ్చిన మొత్తాన్ని కొత్త పే స్కేలులో బేసిక్‌గా పరిగణిస్తారు.

3.5 **సాంవత్సరిక ఇంక్రిమెంటు/స్టాగ్నేషన్ ఇంక్రిమెంటు/ప్రమోషన్ పొందినపుడు పే ఫిక్సేషను**

3.5.1 సవరించబడిన బేసిక్ పే పై సంవత్సరానికి 3% ఇంక్రిమెంటుగా ఇస్తారు. ఈ మొత్తాన్ని తరువాతి 10 రూపాయలకు సవరిస్తారు.

3.5.2 ఒకవేళ స్టాగ్నేషన్ ఇంక్రిమెంటు ఇవ్వవలసి వస్తే, సవరించబడిన వేతన స్కేళ్ళ మాగ్జిమంకు చేరిన రెండు సంవత్సరాలకు ఒకసారి స్టాగ్నేషన్ ఇంక్రిమెంటు ఇస్తారు. ఇలా మూడు పర్యాయాలు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు ఇస్తారు.

3.5.3 1.1.2007 నాడు సాంవత్సరిక ఇంక్రిమెంటు ఇవ్వవలసి వుంటే, ఆ ఇంక్రిమెంటుని సవరించబడిన బేసిక్ పే పై ఇస్తారు.

3.5.5 బిఎస్ఎన్ఎల్ ఉత్తర్వు నెం. 27-8/2003-టిఇ-II(i), తేది 18.11.2003 ద్వారా ఎవరైనా ఉద్యోగులకు గ్రేడ్-IV (10% బిసిఆర్) ప్రమోషన్ రాని పక్షంలో వారికి రిటైరయ్యే ముందు ఒక ఇంక్రిమెంటు ఇచ్చేవారు. 1.1.2007కు ముందు నాటికి ఈ ఇంక్రిమెంటు పొందిన ఉద్యోగులకు ఆ ఇంక్రిమెంటుని బేసిక్ పేగా కలిపి ఆ తరువాత కొత్త వేతనం నిర్ణయిస్తారు. 1.1.2007 తర్వాత ఎవరైనా ఉద్యోగికి ఈ ఇంక్రిమెంటు వస్తే వారికి 3% ఇంక్రిమెంటు సవరించబడిన బేసిక్ పై ఇస్తారు.

3.5.6 నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు 1.1.2007 నుండిగానీ, వారు ప్రమోషన్ పొందిన తేదీ నుండిగానీ, వారి ఇంక్రిమెంటు తేదీ నుండిగానీ ఆప్షన్ ఇచ్చుకోవచ్చు.

3.5.7 ఎవరైనా నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ప్రస్తుత వేతన స్కేళ్ళలో రెండు లేదా అంతకు మించిన స్టేజీలలో బంచింగ్ జరిగిన పక్షంలో ప్రతి రెండు స్టేజీల బంచింగ్‌కి ఒక ఇంక్రిమెంటు చొప్పున ఇస్తారు.

3.6 **ఇంటి అద్దె అలవెన్సు:** బిఎస్ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు, సవరించబడిన వేతన స్కేళ్ళపై 27.2.2009 నుండి అమలయ్యేలా ఈ క్రింది ఇంటి అద్దె అలవెన్సులు వర్తిస్తాయి.

| | | | |
|---|---|---|---|
| 50 లక్షలు అంతకుమించి జనాభా కలిగిన పట్టణాలకు | - | 30% | ఇంటి అద్దె అలవెన్సు |
| 5 నుండి 50 లక్షల జనాభా కలిగిన పట్టణాలకు | - | 20% | " |
| 5 లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన ప్రాంతాలకు | - | 10% | " |

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలుపర్చబడిన పట్టణాల పునర్యవవస్థీకరణ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వర్తింపజేయాలన్న అంశం డిఓటికి పంపబడింది. డిఓటి ఈ అంశంపై తీసుకునే నిర్ణయం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వర్తిస్తుంది.

3.7 **సిటి కాంపెన్‌సేటరీ అలవెన్సు:** సిసిఎ 27.2.2009 నుండి రద్దు చేయబడింది.

## *4. పెర్క్సు & అలవెన్సులు*

4.1 ఈ క్రింది 4.2 నుండి 4.4 పేరాలలో పేర్కొనబడిన అలవెన్సులు మరియు పెర్క్సు వేతన ఒప్పందం సంతకాలు జరిగిన తేదీ నుండి అమలులోనికి వస్తాయి.

4.2.1 **ట్రాన్స్‌పోర్టు అలవెన్సు:** ప్రస్తుతం వున్న ట్రాన్స్‌పోర్టు అలవెన్సు అమలవుతుంది. అధికారులకు ఈ అలవెన్సును సవరించినపుడుగానీ లేదా 1.1.2012 నుండిగానీ, ఏది ముందుగా అయితే ఆ తేదీ నుండి ఈ అలవెన్సును సవరిస్తారు.

4.2.2 **వికలాంగ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్టు అలవెన్సు:** ప్రస్తుత విధానమే అమలవుతుంది. అధికారులకు ఈ అలవెన్సును సవరించినపుడుగానీ, లేదా 1.1.2012 నుండిగానీ, ఏది ముందుగా అయితే ఆ తేదీ నుండి ఈ అలవెన్సును సవరిస్తారు.

4.2.3 **స్పెషల్ డ్యూటీ అలవెన్సు, ఐలాండ్ స్పెషల్ డ్యూటీ అలవెన్సు, హార్డ్ ఏరియా అలవెన్సు:** సవరించబడిన వేతన స్కేళ్ళపై ప్రస్తుతం వున్న పర్సంటేజి అలవెన్సులు అమలవుతాయి. అధికారులకు ఏ విధమైన పద్ధతులతో ఈ అలవెన్సు ఇస్తున్నారో అదే విధమైన పద్ధతులు నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు వర్తిస్తాయి.

4.2.4 **స్పెషల్ కాంపెన్సేటరీ (రిమోట్ లొకాలిటీ) అలవెన్సు, స్పెషల్ కాంపెన్సేటరీ (బ్యాడ్ క్లైమేట్) అలవెన్సు, స్పెషల్ కాంపెన్సేటరీ (హిల్ ఏరియా) అలవెన్సు మరియు షెడ్యూల్డ్ / ట్రైబల్ ఏరియా అలవెన్సు:** ప్రస్తుతం వున్న అలవెన్సుల రేట్లు సవరించబడిన వేతన స్కేళ్ళ పై 75% పెంచుతారు. ఈ అలవెన్సులను గ్రాంటు చేయడానికి అధికారులకు ఏ విధమైన పద్ధతులు అమలులో వున్నాయో, అవన్నీ నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా వర్తిస్తాయి.

4.2.5 **సైకిల్ మెయింటెనెన్స్ అలవెన్సు:** ప్రస్తుతం వున్న అలవెన్సును 50% మేర పెంచుతారు.

4.2.6 **క్యాష్ హ్యాండ్లింగ్ అలవెన్సు:** ప్రస్తుతం వున్న అలవెన్సును 50% మేర పెంచుతారు.

4.2.7 **ఎస్కార్టు అలవెన్సు (క్యాషియర్‌ను అనుసరించే గ్రూపు-డి):** ప్రస్తుతం వున్న అలవెన్సును 50% మేర పెంచుతారు.

4.2.8 **ఎడ్యుకేషన్ అలవెన్సు మరియు హాస్టల్ సబ్సిడీ:** ప్రస్తుతం వున్న రేట్లు మరియు మొత్తాలు కొనసాగుతాయి.

4.3 **బిఎస్ఎన్ఎల్‌లో అమలులో వున్న పెర్క్సు**

4.3.1 **ఫుడ్ అలవెన్సు:** ఈ అలవెన్సు రద్దవుతుంది.

4.3.2 **స్కిల్ అప్‌గ్రెడేషన్ అలవెన్సు:** బిఎస్ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు తమ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకోవడానికిగానూ, సవరించబడిన వేతన స్కేళ్ళ పై 2% ప్రతి నెలా స్కిల్ అప్‌గ్రెడేషన్ అలవెన్సు ఇస్తారు.

4.3.3 **రూరల్ డ్యూటీ అలవెన్సు:** ప్రస్తుతం వున్న మొత్తం కొనసాగుతుంది.

4.4 **ఇతర అలవెన్సులు**

4.4.1 **ఓటిఏ:** ప్రస్తుతం వున్న రేటు కొనసాగుతుంది. 1.1.2012లో ఈ రేట్లను సవరిస్తారు.

4.4.2 **టిఏ, డిఏ, మరియు హోటల్ రేట్లు:** ప్రస్తుతం వున్న రేట్లు కొనసాగుతాయి. బిఎస్ఎన్ఎల్‌లోని అధికారులకు ఈ రేట్లు ఎప్పుడు సవరించబడతాయో అప్పుడు లేదా 1.1.2012 నుండి ఏది ముందుగా అయితే అపుడు ఈ రేట్లు సవరించబడతాయి.

4.4.3 **ట్రైనింగు అలవెన్సు:** సవరించబడిన బేసిక్ పే పై ట్రైనింగు అలవెన్సు 7.5%గా సవరించబడుతుంది.

4.4.4 **ఫిక్స్‌డ్ కన్వేయన్సు అలవెన్సు:** ప్రస్తుతం వున్న అలవెన్సు 50% మేరకు పెంచబడుతుంది.

4.4.5 **40% వికలాంగులుగా వున్న మహిళా ఉద్యోగులకు పిల్లలను చూసుకోవడానికి స్పెషల్ అలవెన్సు:** ఒక్కొక్క బిడ్డకు నెలకు రూ. 1000 చొప్పున, బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు, ఇద్దరు బిడ్డలకు వర్తించే విధంగా ఈ అలవెన్సు గ్రాంటు చేయాలి.

4.5 **హాలీడేస్, లీవు, వర్కింగ్ అవర్సు మరియు ఎల్‌టిసి**

4.5.1 **హాలీడేస్ మరియు క్యాజువల్ లీవు:** ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.2 **ఇ.ఎల్, హెచ్‌పిఎల్ మరియు కమ్యూటెడ్ లీవు:** ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.3 **మెటర్నిటీ లీవు:** ప్రస్తుతం వున్న 135 రోజులను 180 రోజులకు అధికారులకు పెంచినట్లుగా పెంచాలి.

4.5.4 **పెటర్నిటీ లీవు:** ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.5 **పనిగంటలు:** ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.6 **ఎల్.టి.సి.:** ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.7 **ఇ.ఎల్. ఎన్‌క్యాష్‌మెంటు:** ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.8 **యూనిఫాం, కుట్టుకూలి ఛార్జీలు, రైన్‌కోట్లు, చెప్పులు, షూస్, వాషింగ్ అలవెన్సు తదితరాలు:** మేనేజ్‌మెంటు, యూనియన్ ప్రతినిధులతో కూడిన కమిటీ కొత్త విధానాన్ని రూపొందించేంత వరకు ప్రస్తుత విధానం కొనసాగుతుంది.

4.5.9 **ఫ్యామిలీ ప్లానింగు ఇంక్రిమెంటు:** సవరించబడక ముందు వున్న మొత్తం వుంటుంది. అధికారులకు ఫ్యామిలీ ప్లానింగు ఇంక్రిమెంటు సవరించినపుడు నాన్ ఎగ్జిక్యూటివ్‌కు సవరిస్తారు.

4.5.10 **బిఎస్ఎన్ఎల్‌లో అమలులో వున్న స్పెషల్ పే:** పాత పే స్కేళ్ళపై ఇస్తున్న ప్రస్తుత మొత్తాలు కొనసాగుతాయి.

4.6 **అడ్వాన్సులు:** కేంద్ర ప్రభుత్వం ఈ అడ్వాన్సు విషయంలో ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించి సవరించే వరకు ప్రస్తుత మొత్తాలు కొనసాగుతాయి. విధి విధానాలపై సవరించిన వేతన స్కేళ్ళపై ప్రత్యేక ఉత్తర్వులు వెలువడతాయి.

## *5. బోనస్ / పిఎల్ఐ*

సంస్థ యొక్క పనితీరును ఆధారం చేసుకొని గుర్తింపు పొందిన యూనియన్ మరియు మేనేజ్‌మెంటుతో కూడిన కమిటీ ఈ విషయాన్ని చర్చించి ఒక కొత్త విధానాన్ని రూపొందిస్తాయి.

## *6. రిటైర్మెంటు బెనిఫిట్లు*

6.1.1 **పెన్షను:** బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన డిఓటి/డిటిఓ/డిటిఎస్ ఉద్యోగులకు సిసిఎస్ పెన్షను రూల్సు 1972లోని రూలు 37ఎ ప్రకారం కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. బిఎస్ఎన్ఎల్‌లో నియామకం పొందిన ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ మరియు 1952లోని రూలు 37ఎ ప్రకారం కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. బిఎస్ఎన్ఎల్‌లో నియామకం పొందిన ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ మరియు 1952లోని మిస్‌లీనియస్‌సెన్ చట్టం వర్తిస్తుంది.

6.1.2 1.1.2007 ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన ఉద్యోగులకు ఐడిఏ పే స్కేళ్ళ పై పెన్షను ఇచ్చే విషయం మరియు బిఎస్ఎన్ఎల్‌లో విలీనమై, 31.7.2001 ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల పెన్షను అనామలీల విషయం ఇదివరకే డిఓటికి పంపిన దృష్ట్యా, డిఓటితో చర్చించి ఈ విషయం నిర్ణయిస్తారు.

6.2 **గ్రాట్యుటీ:** గ్రాట్యుటీ చెల్లింపును ఈ క్రింది విధంగా పర్యవేక్షిస్తారు.

- కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, డిఓటి కేంద్ర ఉద్యోగులకు ఇచ్చిన విధంగానే, బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన డిఓటి ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తారు.
- బిఎస్ఎన్ఎల్‌లో నియామకం పొందిన ఉద్యోగులకు 1972లోని గ్రాట్యుటీ చట్టం ప్రకారం చెల్లిస్తారు.

## *7. జనరల్*

7.1 బిఎస్ఎన్ఎల్ ఉత్తర్వు నెం. 1-22/2009-పిఏటి (బిఎస్ఎన్ఎల్) తేదీ 30.4.2009 మరియు 20.5.2009 ద్వారా బిఎస్ ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ఆరు నెలల వడ్డీ లేని శాలరీ అడ్వాన్సు చెల్లించారు. బిఎస్ఎన్ఎల్ ఉత్తర్వు నెం. 1-22/2009-పిఏటి (బిఎస్ఎన్ఎల్) తేది 4.6.2009 ద్వారా కొన్ని ప్రాంతాలలో సిసిఏ మొత్తాన్ని కొనసాగించారు. ఈ మొత్తాలను వేతన సవరణ ద్వారా వచ్చిన అరియర్సులో అడ్జస్టు చేస్తారు. ఒకవేళ ఎవరైనా ఉద్యోగికి అతనికి రావాల్సిన మొత్తం కంటే అడ్వాన్సు ఎక్కువగా చెల్లించిన పక్షంలో ఆ మొత్తాన్ని రికవరీ చేస్తారు.

7.2 వేతన సవరణ ద్వారా వచ్చిన అనామలీలను/అబరేషన్లను సవరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతాయి.

7.3 ఈ రికమండేషన్లలో పేర్కొనటానికి అలవెన్సులు/అడ్వాన్సులు/సౌకర్యాలు/తదితరాలు ఏ విధమైన మార్పులు లేకుండా కొనసాగుతాయి.

7.4 అధికారులకు 78.2% డి.ఎ. విలీనం అంశం పరిశీలించబడినపుడు, అదే విధంగా నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు ఇస్తుంది.

7.5 కొన్ని క్యాడర్ల అప్‌గ్రెడేషన్ ఆఫ్ పే స్కేళ్ళ అమలును మరియు డిఓటి/డిపిఇ అనుమతితో నిమిత్తం లేకుండా ప్రమోషన్ పాలసీ అమలులో భాగంగా రూ. 9200-250-13200 స్కేలు అమలును యూనియన్ డిమాండ్ చేసింది.
ఈ అంశాల అమలుపరిధి వేతన సవరణ కమిటీ అధికారంలో లేదనీ, కనుక ఈ విషయంలో బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు ఓ నిర్ణయం తీసుకోవాలనీ సూచిస్తున్నాం.

## *8. పని విధానం - ట్రైనింగు*

8.1 పని విధానాన్ని మెరుగుపరచడానికి మేనేజ్‌మెంటు తీసుకొనే చర్యలకు తమ పూర్తి సహకారం అందించడానికి గుర్తింపు పొందిన యూనియన్ అంగీకరించింది.

8.2 టెలికాం సర్వీసుల మార్కెట్‌లో బిఎస్ఎన్ఎల్ వాటాను పెంచడానికి తగు విధమైన పారిశ్రామిక సంబంధాలను మేనేజ్ మెంటుకు, యూనియన్‌కు మధ్య ఏర్పాటుకు సహకరించడానికి ఇరువర్గాలు అంగీకరించాయి. సాంకేతిక మార్పులకు అనుగుణంగా, అవసరమైన చోట్ల ఉద్యోగుల పనితనాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడానికి తగు విధమైన ట్రైనింగులు ఇవ్వడానికి అంగీకారం కుదిరింది.
భారత్ సంచార్ భవన్ న్యూఢిల్లీలో 15 జనవరి 2010న ఈ క్రింది వ్యక్తుల సంతకాలతో ఈ ఒప్పందం జరిగింది.

## ఒప్పందానికి ప్రాతినిధ్యం వహిస్తున్నవారు

| **బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు తరపున** | **ఉద్యోగుల తరపున** |
|---|---|
| సం/- | |
| **ఎస్.ఆర్. కపూర్,** ఇడి (ఫైనాన్స్) | **వి.ఎ.ఎన్. నంబూదిరి** |
| ఛైర్మెన్, వేజ్ కమిటీ | జనరల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్ ఇయు |
| సం/- | |
| **రామ్‌కుమార్,** ఇడి (సిఎస్) | **ఆర్. వెంకటరామన్** |
| సం/- | |
| **డి.పి.డే,** జి.ఎమ్. (ఎస్టాబ్లిష్‌మెంట్) | **పి. అభిమన్యు** |
| సం/- | |
| **శ్రీమతి ఎ. పాండా,** జి.ఎమ్. (ఇఎఫ్) | **పి. అశోకబాబు** |
| సం/- | |
| **షకీల్ అహమద్,** జి.ఎమ్. (ఎస్ఆర్) | **బి.ఆర్. జకాటియా** |
| సం/- | |
| **పి.కె. పూర్వార్,** జి.ఎమ్. (సి.ఎ) | **దేవిప్రసాద్ పాట్వా** |
| సం/- | |
| **ఎల్.ఎమ్. కంద్వాల్,** ఎజిఎమ్ ఎస్ఆర్-III | **హకం సింగ్** |
| | **హరి సింగ్** |
| | **వి. సుబ్బురామన్** |
| | **సురేష్ కుమార్** |